1st Year
Happy Work Anniversary.

RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN RKA

సంపుటి : 2 సంచిక : 129 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 23 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 129 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 23 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-

# వారిపై కఠినంగా ఉండాలి



- డీజీపీకి సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- భారతరత్న అంబేద్కర్‌ను అగౌరవపరిచేలా విగ్రహం పట్ల దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు

**అమరావతి**

తూర్పు గోదావరి జిల్లాలోని నల్లజర్ల మండలంలో గల దూబచర్లగాంధీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటనను ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖండించారు. ఈ ఘటనపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సమీక్ష చేశారు. నిందితులపై కఠిన చర్యలకు ఆదేశించారు. భారతరత్న అంబేద్కర్‌ను అగౌరవపరిచేలా విగ్రహం పట్ల దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. ఈ ఘటనపై పూర్తి వివరాలను సీఎం చంద్రబాబుకు డీజీపీ తెలిపారు. ఈ ఘటనలో కుట్ర కోణాన్ని వెలికి తీయాల్సిందిగా డీజీపీని ఆదేశించారు. దీనిపై దర్యాప్తు ప్రారంభించినట్లు సీఎంకు డీజీపీ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్లు సీఎంకు వివరించారు. వర్గాల మధ్య విద్వేషాలు - మిగతా3లో



## రాష్ట్రానికి అన్యాయం జరగకుండా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలి

- ప్రధాని మోదీకి జగన్ లేఖ
- నియోజకవర్గాల పునర్ విభజన ప్రజాస్వామ్య సమాఖ్య స్ఫూర్తిని నిలబెట్టాలి
- లోక్‌సభ లేక రాజ్యసభలో ఏ రాష్ట్రానికీ సీట్ల వాటా తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరగాలి
- దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను
- డీలిమిటేషన్ ద్వారా కొన్ని రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయి
- దాని వల్ల చట్టాల రూపకల్పన, సవరణలలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం ఏమాత్రం ఉండదు
- రాజకీయంగానే కాదు ప్రజల ప్రయోజనాల్ని ఇది దెబ్బతీస్తుంది.

**విజయవాడ**

డీలిమిటేషన్ ప్రతిపాదన ద్వారా దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని, చట్టాల రూపకల్పనలో మన ప్రాధాన్యత అవసరమే లేకుండా పోతుందని చెన్నైలో స్టాలిన్ నేతృత్వంలో విపక్ష నేతల సమావేశం జరుగుతోంది. ఈ సమయంలో ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డీలిమిటేషన్ ప్రక్రియపై - మిగతా3లో



## ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్స్‌పై కేంద్రం కొరడా

- 357 వెబ్‌సైట్స్ బ్లాక్..!
- దాదాపు 2,400 బ్యాంక్ ఖాతాలు అటాచ్.. రూ.126 కోట్లను ఫ్రీజ్
- మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌తో అప్రమత్తంగా ఉండాలని..
- కొన్ని సంస్థలను నమోదు చేయకుండా, ఆదాయాన్ని దాచిపెడుతూ జీఎస్టీ ఎగవేతలకు పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్‌ఫామ్స్‌పై చర్యలు

## ఆ వార్తలు కేవలం ఊహాగానాలు..

- లేఖ విడుదల చేసిన జనసేన
- చెన్నైలో డీలిమిటేషన్ సమావేశంపై జనసేన క్లారిటీ
- డీలిమిటేషన్ మీటింగ్‌కు జనసేన తరపున ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం
- ఈ సమావేశంలో జనసేన నుంచి ఎవరు హాజరుకాలేదని పార్టీ స్పష్టీకరణ
- ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా లేఖ విడుదల

**అమరావతి**

చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ ఆధ్వర్యంలో జరిగిన డీలిమిటేషన్ మీటింగ్‌కు ఏపీ నుంచి జనసేన పార్టీ ప్రజా ప్రతినిధులు హాజరైనట్లు ప్రచారం జరుగుతోంది. కానీ, ఈ సమావేశంలో జనసేన తరపున ఎవరు హాజరుకాలేదు. ఇదే విషయమై జనసేన పార్టీ సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా ఒక లేఖను విడుదల చేసింది. తాము సీఎం స్టాలిన్ నిర్వహించిన డీలిమిటేషన్ మీటింగ్‌కు హాజరైనట్లు వస్తున్న వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని ఈ లేఖ ద్వారా స్పష్టం చేసింది. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్)పై శనివారం చెన్నైలో డీఎంకే పార్టీ అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి జనసేన పార్టీకి ఆహ్వానం పంపించింది. అయితే ఈ భేటీకి హాజరుకాలేమని జనసేన ప్రతినిధులు సమాచారం - మిగతా3లో



## సొంత దేశంలోనే రాజకీయ అధికారాలు కోల్పోతాం

- డీలిమిటేషన్‌పై స్టాలిన్
- నియోజకవర్గాల పునర్విభజనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పార్టీలు తీర్మానం
- ప్రస్తుతానికి జనాభాప్రాతిపదికన జరిగే డీలిమిటేషన్‌తో కొన్ని రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుంది
- కేంద్రం చేపట్టే చర్యలపై పోరాటానికి ప్రత్యేకంగా జేఏసీ ఏర్పాటు
- జనాభా ఆధారిత పునర్విభజన వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు చట్టాల రూపకల్పనలో ప్రాతినిధ్యం తగ్గుతుంది

## ఆ విజయానికి కారణం చంద్రబాబే



- 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారు
- ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారు
- ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు
- రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారు
- ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం

**కర్నూలు**

రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణంలో భాగంగా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫాం పాండ్ నిర్మాణ పనులకు ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. దేశం మొత్తం ఏపీ వైపు చూస్తోందన్నారు. కష్ట సమయంలో కూటమిని గెలిపించారని.. 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారన్నారు. ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారని.. ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జాతీయ ఉపాధి - మిగతా3లో



## చైనా దురాక్రమణను భారత్ ఎన్నటికీ అంగీకరించబోదు

- కేంద్రం స్పష్టీకరణ
- లధఖ్ భూభాగంలోని కొన్ని ప్రాంతాల్లో కౌంటీలను ఏర్పాటు
- కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో చైనా చేపడుతున్న అభివృద్ధి ప్రాజెక్టుల గురించి కూడా తమకు సమాచారం ఉందని వెల్లడి
- చైనా పాల్పడుతున్న చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణను భారత్ చట్టబద్ధం చేయబోదు

## సిఫార్సు లేఖలపై తెలంగాణ ప్రజాప్రతినిధుల శ్రీవారి దర్శనం

మార్చి 25 మరియు మార్చి 30వ తారీఖుల్లో శ్రీవారి ఆలయంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు



**తిరుమల**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనం సోమవారం అనగా మార్చి 24వ తారీఖు నుండి అమలులోకి రానుంది. ఇందులో భాగంగా ఆదివారం నాడు సిఫార్సు లేఖలు స్వీకరించడం జరుగుతుంది. అయితే ఇదివరకే టీటీడీ ప్రకటించిన విధంగా ఈనెల 30వ తారీఖున - మిగతా3లో

# ఆ వార్తలు కేవలం ఊహాగానాలు..

-మొదటిపేజీ తరువాయి

అందజేశారు. ఈ సమావేశానికి జనసేన హాజరైనట్లు వచ్చిన వార్తలు కేవలం ఊహాగానాలు మాత్రమేనని ఆ పార్టీ అగ్ర నేతలు తేల్చిచెప్పారు. వేర్వేరు కూటములుగా ఉన్నందున ఈ సమావేశంలో పాల్గొనడం లేదని మర్యాదపూర్వకంగా తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై వారి అభిప్రాయాలు వారికి ఉన్నట్లే.. ఈ అంశంపై తమ విధానం తమకు ఉందని అన్నారు. ఈ విషయంపై తమ విధానాన్ని త్వరలో వెల్లడిస్తామని జనసేన అగ్రనేతలు స్పష్టం చేశారు.

ఈ అఖిలపక్ష సమావేశానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానం అందిందని, కానీ తాము హాజరు కాలేమని సమాచారం అందించినట్లు పేర్కొంది. వేర్వేరు కూటములుగా ఉన్నందున సమావేశంలో పాల్గొనడం కూదరదని మర్యాదపూర్వకంగా తెలియజేయాలని తమ అధినేత పవన్ కల్యాణ్ సూచన మేరకు వారికి సమాచారం ఇచ్చినట్లు జనసేన పేర్కొంది. ఇక డీలిమిటేషన్ పై వారికి ఒక అభిప్రాయం ఉన్నట్లే, తమకు ఓ విధానం ఉందని, ఈ విషయాన్ని సరైన వేదికపై వెల్లడిస్తామని లేఖలో పేర్కొనడం జరిగింది.

ఇదిలాఉంటే... కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రతిపాదించిన డీలిమిటేషన్ ను తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 2026 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాల పూనర్విభజనను అంగీకరించడం లేదు. ఇదే విషయమై జాతీయ స్థాయిలో ఉద్యమించేందుకు స్టాలిన్ సిద్ధమవుతున్నారు. ఇందుకోసం దక్షిణాది రాష్ట్రాల ప్రజా ప్రతినిధుల మద్దతు కూడగడుతున్నారు. ఇందులో భాగంగానే ఈరోజు చెన్నైలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి హాజరైన విషయం తెలిసిందే.

కేంద్ర ప్రభుత్వ విధానంపై నేతల చర్చ..

తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన ముఖ్యమంత్రులు, ప్రతిపక్షాల నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ భేటీకి తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి హాజరయ్యారు. కేరళ సీఎం పినరయి విజయన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పాల్గొన్నారు. వీరంతా నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి కలిగే నష్టాలపై చర్చించారు. డీలిమిటేషన్‌పై కేంద్ర ప్రభుత్వ విధానాలను నేతలు తప్పు పట్టారు. కేంద్రానికి వ్యతిరేకంగా ఎలా కలిసి వెళ్లాలనే అంశంపై ఈ సమావేశంలో చర్చించారు.

# రాష్ట్రానికి అన్యాయం జరగకుండా డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. నియోజకవర్గాల పునర్ విభజన ప్రజాస్వామ్య సమాఖ్య స్ఫూర్తిని నిలబెట్టాలన్నారు. లోక్‌సభ లేక రాజ్యసభలో ఏ రాష్ట్రానికీ సీట్ల వాటా తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరగాలని కోరారు. ప్రతి ప్రాంతం యొక్క గొంతకకు సమాన ప్రాధాన్యం కల్పించేలా చూడాలని ప్రధాని మోదీకి రాసిన లేఖలో వైఎస్ జగన్ పేర్కొన్నారు. లోక్‌సభ, రాజ్యసభలో ఏ రాష్ట్రానికి ప్రాతినిథ్యం తగ్గకూడదు. సీట్ల సంఖ్య విషయంపై కేంద్రం దక్షిణాదికి అన్యాయం జరగకుండా చూడాలి. దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. డీలిమిటేషన్ ద్వారా కొన్ని రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయి. దాని వల్ల చట్టాల రూపకల్పన, సవరణలలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం ఏమాత్రం ఉండదు. రాజకీయంగానే కాదు ప్రజల ప్రయోజనాల్ని ఇది దెబ్బతీస్తుంది. డీలిమిటేషన్ ప్రక్రియ జరిగితే కనుక ఏ ప్రాంతానికి అన్యాయం జరగకుండా జాగ్రత్తగా చేయాలి. 84వ రాజ్యాంగ సవరణ ద్వారా డీలిమిటేషన్ ప్రక్రియ జరగనుంది. 2026 నాటికి ఈ ప్రక్రియ పూర్తి కావాలి. కోవిడ్19 కారణంగా 2021లో ప్రారంభించాల్సిన జనాభా లెక్కలు తేల్చలేదు. జనాభా సర్వే లెక్కలు తేల్చిన తరువాత నియోజకవర్గాల పునర్ విభజన ప్రక్రియ ఉంటుంది. జనాభా నియంత్రణ కోసం పలు రాష్ట్రాలు అనేక విధానాలు అమలు చేశాయి. దీని వల్ల వివిధ రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల హెచ్చుతగ్గులున్నాయి. దేశవ్యాప్తంగా జనాభా వృద్ధి ఒకే తరహాలో లేదు. దీని వల్ల డీమిలిటేషన్ ఆందోళనకు దారి తీస్తోంది. 42, 84వ రాజ్యాంగ సవరణల ద్వారా ఆయా రాష్ట్రాలకు సీట్ల కేటాయింపును నిలిపేశారు. దేశ జనాభాలో ఆయా రాష్ట్రాల వాటా 1971 నాటి స్థాయికి



చేరుకుంటుందని భావించారు. కానీ, 2011 జనాభా లెక్కలు చూస్తే జనాభా వృద్ధి, దాని అంచనాలు అన్ని రాష్ట్రాల్లో ఒకేలా లేవు. 1971, 2011 మధ్య 40 ఏళ్లలో దేశ జనాభాలో దక్షిణాది రాష్ట్రాల వాటా తగ్గింది. 1971 లెక్కల ప్రకారం దక్షిణాది రాష్ట్రాల జనాభా వృద్ధి రేటు 24.08 శాతం, 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా వృద్ధి రేటు 20.88 శాతం. ఇప్పుడున్న జనాభా లెక్కలను ఆధారంగా చేసుకుని డీలిమిటేషన్ ప్రక్రియ జరిగితే దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. దామాషా ప్రకారం అన్ని రాష్ట్రాలకు సీట్ల పెరుగుదల అంశాన్ని దృష్టిలో ఉంచుకుని డీలిమిటేషన్ చేపడతామని హోం మంత్రి అమిత్‌షా హామీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు. ఆర్టికల్ 81 (2) (ఎ) ప్రకారం జనాభా ప్రాతిపదికన ఆయా రాష్ట్రాలకు సీట్ల కేటాయింపు జరగాలి. ఈ నిబంధనతో హోంమంత్రి అమిత్‌షా ఇచ్చిన హామీని అమలులో అడ్డంకులు ఏర్పడతాయి. అందువల్ల దామాషా ప్రకారం ప్రతి రాష్ట్రానికి సీట్ల కేటాయింపుపై రాజ్యాంగ సవరణ చేయాలి. దాంతో ఆయా రాష్ట్రాల ప్రాతినిథ్యం తగ్గుతుందనే అంశం ఉత్పన్నం కాదు అని లేఖలో జగన్ పేర్కొన్నారు.

# రాధా... రాం...రాం..

**విజయవాడ :** వంగవీటి రాధా.. ఈ పేరు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చాలా ఫేమస్. అందుకు కారణం ఆయన తండ్రి రంగా. కాపుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన రంగా.. దారుణ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన రాధా.. ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత ఏ పదవీ రాలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రాజకీయ రాజధాని విజయవాడ. అలాంటి బెజవాడలో రాజకీయంగా చక్రం తిప్పింది వంగవీటి కుటుంబం. వంగవీటి రాధా (రంగా సోదరుడు) హత్య తర్వాత విజయవాడ రాజకీయం పూర్తిగా మారిపోయింది. రంగా ప్రవేశంతో వేడెక్కింది. 1985లో రంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో.. రంగా జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రంగా జైల్లో ఉండగానే.. 1988 జులై 10న జరిగిన కాపునాడు సభలో ఆయనను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. ఆ తర్వాత జైలు నుంచి విడుదలైన రంగా.. జనచైతన్య యాత్ర చేసి ఎన్.టి.రామారావు ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. పోలీసులు ఆధిపత్యం చెలాయిస్తున్నారని పోరాడారు. పేదల కోసం, బలహీన వర్గాల కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు. విజయవాడలోని గిరిపురంలోని పేదల ఇళ్ల పట్టాల కోసం ఆయన నిరాహార దీక్ష చేశారు. కాపు సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నించారు. 1988 డిసెంబర్ 26న పేదల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న రంగాను.. ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. ఆయన హత్య తర్వాత కోస్తాంధ్రలో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. కేసులు, అరెస్టులు, గొడవలు, ధర్నాలు జరిగాయి. చాలా రోజుల తర్వాత రంగా కుమారుడు రాధా రాజకీయ రంగప్రవేశం చేశారు. 2004లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు2009లో విజయం దక్కలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకు జగన్ సారథ్యంలోని వైసీపీలో చేరారు వంగవీటి రాధా. 2014లోనూ అదృష్టం వరించలేదు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. అప్పుడు ఎక్కడా పోటీ చేయలేదు. పార్టీ అధికారంలోకి వస్తే.. ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. కానీ.. టీడీపీ అధికారంలోకి రాలేదు. ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదు. 2019 నుంచి 2024 వరకూ ఆయన తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎక్కడా పోటీ చేయలేదు. కానీ.. పార్టీకోసం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో



ప్రచారం చేశారు. ముఖ్యంగా కాపులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రాధా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఇక రాధాకు పదవీ ఖాయం అని ఆయన అనుచరులు అనుకున్నారు. మొదటి నామినేటెడ్ పోస్టు వస్తుందని ఆశించారు. రాలేదు. ఆ తర్వాత రాజ్యసభకు పంపుతారనే ప్రచారం జరిగింది. అదీ కుదరలేదు. ఇక ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాధాకు ఎమ్మెల్యే కోటాలో అవకాశం వస్తుందని ఊహించారు. అదీ జరగలేదు. దీంతో ఆయన అనుచరులు.. తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే టాక్ ఉంది. ఇన్నాళ్లుగా ఏ పదవి లేదని.. ఇప్పుడు అధికారంలో ఉన్నా.. ఎందుకు ఇవ్వడం లేదని రాధా అనుచరులు ప్రశ్నిస్తున్నారు. అటు రాధా కూడా ఆయనకు కనీస గౌరవం దక్కలేదని, తన సేవలను గుర్తించలేదని తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఏ పార్టీలోకి వెళ్లినా ఇదే పరిస్థితి ఉంటుందని భావించిన రాధా.. రాజకీయాలకు పూర్తిగా గుడ్ బై చెప్పే యోచనలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య రంగా, రాధా మిత్రమండలి సమావేశంలో కూడా తీవ్ర నైరాశ్యంతో మాట్లాడినట్టు సోషల్ మీడియాలో పోస్టులు వచ్చాయి. దీంతో ఆయన రాజకీయాలకు గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.. 'రాధా రాజకీయాలకు ఎందుకు గుడ్ బై చెప్తారు.. అలాంటిది ఏం లేదు. ఆయన చాలా కంఫర్ట్‌గా ఉన్నారు. రాధాకు ఎప్పుడు ఏ పదవి ఇవ్వాలో పార్టీ నిర్ణయిస్తుంది. అప్పటివరకు ఓపికగా ఉంటాం. కొందరు కావాలని తప్పుడు చేస్తున్నారు. రాధా రాజకీయాల్లోనే ఉంటారు. ఆ మధ్య కాస్త అనారోగ్య సమస్యల వల్ల యాక్టివ్‌గా లేరంతే' అని రాధా మిత్రుడు చెప్పారు.

## సిఫార్సు లేఖలపై తెలంగాణ ప్రజాప్రతినిధుల శ్రీవారి దర్శనం

-మొదటిపేజీ తరువాయి

శ్రీ విశ్వావసు నామ సంవత్సర తెలుగు ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మార్చి 25వ తారీఖున మంగళవారం నాడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనున్న నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయబడ్డాయి. ఈ కారణంగా మార్చి 25వ తేదిన వీఐపీ బ్రేక్ దర్శనం కొరకు మార్చి 24వ తారీఖున ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని భక్తుల స్పష్టత కొరకు మరోసారి తెలియజేయడమైనది. అదేవిధంగా ఇప్పటివరకు సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఆంధ్ర ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫార్సు లేఖలు ఇకపై శనివారం నాడు (ఆదివారం దర్శనం కొరకు) స్వీకరించబడతాయని కూడా టీటీడీ గతంలోనే స్పష్టం చేసింది. అయితే మార్చి 30వ తారీఖున ఆదివారంనాడు శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ కారణంగా మార్చి 29వ తారీఖున శనివారం నాడు ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవని మరోసారి టీటీడీ స్పష్టం చేస్తోంది. ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని టిటిడికి సహకరించవలసిందిగా కోరడమైనది.

## వారిపై కఠినంగా ఉండాలి..

-మొదటిపేజీ తరువాయి

రగిల్చేలా కుట్ర చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు కోరారు. పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే వారిపై నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## ఆ విజయానికి కారణం చంద్రబాబే

-మొదటిపేజీ తరువాయి

హామీ పథకానికి ప్రధానంగా కావాల్సింది కష్టపడి పనిచేయడమే అని తెలిపారు. రాయలసీమలో నీటి కష్టాలు అధికంగా ఉండేదన్నారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమలో లేదన్నారు. మే నెలలోపూ లక్షా 55 వేల నీటి కుంటలు పూర్తి అవ్వాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వర్షాల సమయంలో లక్షా 55 వేల నీటి కుంటలు నిండితే ఒక టీఎంసీ నీల్లు వస్తాయన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్లు రాయలసీమ రతనాల సీమ అవ్వాలన్నారు. అభివృద్ధి కొందరికే పరిమితం కాదని.. అందరికీ కావాలన్నారు. ఒకే రోజు 13326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. పని చేసే సత్తా ఉందని.. పని కోసం దిశానిర్దేశం చేసే ఏ స్వార్థం లేని వ్యక్తులు కావాలన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం కోరుకున్న విధంగా.. ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు ఇచ్చిన శాఖలను బలంగా చేయాలని ఒకే రోజు 13326 గ్రామసభలు నిర్వహించి.. అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామన్నారు. పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు మంత్రివర్గం పరిపాలనా సంస్కరణలను ఆమోదించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మందికి ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామన్నారు. ఈ పథకం కింద రూ.9.5 కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఉపాధి ఆర్థికత స్థిరత్వం కల్పించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందే ఉంటుందన్నారు.

గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.1600 కోట్ల వ్యయంతో రోడ్లను నిర్మించినట్లు చెప్పారు. 100 మందికిపైగా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీరుతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లు తెలిపారు. లక్షా 55 వేల పంట కుంటలు నిండితే మనకు ఇబ్బంది ఉండదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు.

## చెరువుల తవ్వకాలకు బ్రేక్...

**కాకినాడ :** ఒకప్పుడు ఆహ్లాదకరమైన సువిశాల సాగర తీరం ఉండేది. సునామీ, తుపాన్లు వంటి విపత్తుల నుంచి కాపాడేలా ఇసుక తెన్నెలు పుష్కలంగా కనపడేవి. కానీ ఇప్పుడు కనుచూపు మేరలో చెరువులే కనిపిస్తున్నాయి. తీరం వెంబడి పచ్చని గోడలా సరుగుడు తోటలతో గ్రీన్ బెల్ట్ ఉండేది. కానీ ఇప్పుడు మొత్తం ఆక్వా కాలుష్యంతో నిండిపోయింది. ఏకంగా సముద్రానికి ఆనుకుని మరీ చెరువులు తవ్వేయడం ఆందోళనకరంగా మారింది. ఈ అక్రమ కార్యకలాపాల వల్లనే సముద్రకోతకు గురి అవుతోంది. సీఆర్‌జడ్ పరిధి నానాటికీ ముందుకు చొచ్చుకు వచ్చే పరిస్థితి ఉత్పన్నమైంది. విచిత్రమేంటంటే సీఆర్‌జడ్ పరిధిలోకి వచ్చే ఈ ఆక్వా చెరువులకు ఎటువంటి అనుమతులు లేవు. అయినా ప్రభుత్వం అందించే సబ్సిడీ విద్యుత్తు సరఫరా పుష్కలంగా లభిస్తోంది. ఆక్వా చెరువుల దందాపై కొందరు జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో గ్రీన్ ట్రైబ్యునల్ సభ్యులు అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండల పరిధిలోని అంతర్వేదిలో పర్యటించారు. స్వయంగా అక్కడ జరిగే అక్రమాలను సభ్యులు పరిశీలించారు. తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తీరం వెంబడి అక్రమంగా తవ్వేసిన ఆక్వా చెరువులను ధ్వంసం చేసి పూడ్చాలని ఆదేశించారు. లేకుంటే స్థానిక అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పందించిన జిల్లా యంత్రాంగం ఆదిశగా చర్యలకు ఉపక్రమించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అంతర్వేది నుంచి తుని మండలం అద్దరిపేట వరకు సముద్ర తీరం విస్తరించి ఉంది. ఇందులో అంబేడ్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా విస్తరించి ఉన్న సముద్రతీరం వెంబడి విచ్చలవిడిగా చెరువులు తవ్వకాలు చేసి ఆక్వాసాగు చేస్తున్నారు. ప్రధానంగా అంతర్వేది గ్రామ పరిధిలో తీరప్రాంతం మొత్తం ఆక్వాసాగుగా మారిపోయింది. ఈ చర్యల వల్ల భారీగా తీరం కోతకు గురవుతోంది. ఈ అక్రమ ఆక్వా చెరువులపై జిల్లా అధికారులకు ఎన్నోసార్లు ప్రజలు ఫిర్యాదు చేశారు. చెరువులు ధ్వంసం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రయోజం లేకపోవడంతో రాజోలు ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐ యనుమల రాజా గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేశారు. హైకోర్టును కూడా ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ట్రైబ్యునల్ క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ గ్రీన్ ట్రైబ్యునల్ బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించింది. అంతర్వేది సముద్ర తీరం మొత్తం ఆక్వాపరం కావడంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇప్పుడు తాజాగా జిల్లా కలెక్టరు, ఎస్పీలకు ఆక్వాచెరువులను ధ్వంసం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు తక్షణ చర్యలకు ఉపక్రమించారు. అయితే కొందరు దీనిని అడ్డుకోవడంతో అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో చెరువుల ధ్వంసం చేస్తున్నారు. అంతర్వేది సముద్రతీర ప్రాంతంలోనే కాకుండా అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల పరిధిలోని తీరం వెంబడి ఉన్న ఆక్వాచెరువులు ధ్వసం చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. కోనసీమవ్యాప్తంగా సఖినేటిపల్లితోపాటు మలికిపురం, మామిడికుదురు, అల్లవరం, కాట్రేనికోన, ముమ్మిడివరం, ఐ.పోలవరం, తాళ్లరేవు మండలాల పరిధిలో తీరానికి ఆనుకుని ఉన్న అక్రమ ఆక్వాచెరువులు ధ్వంసం చేయాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు..

## పోసాని చుట్టూ కేసుల వలయం

**గుంటూరు :** పోసాని కృష్ణమురళికి సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ఆయనను ఓ రోజు కస్టడీకి తీసుకుని విచారించారు. బెయిల్ పిటిషన్ దాఖలు చేయడంతో విచారణ జరిపిన కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మార్ఫింగ్ ఫోటోలు చూపించి చంద్రబాబు,లోకేష్, పవన్ లను దూషించిన వ్యవహారంపై ఆయనపై ఓ టీడీపీ నాయకుడు కేసు పెట్టారు. సమాజంలో వర్గాల మధ్య ద్వేషాన్ని పెంచి అల్లర్లు చెలరేగే కుట్ర చేశాడన్న కారణంగా ఆయనను అరెస్టు చేశారు. ఇప్పటికే ఆయనపై ఇతర కేసులు చాలా ఉన్నాయి. వాటిలో ఆయనకు బెయిల్ మంజూరు అయింది. ఇక కర్నూలు జైలు నుంచి విడుదల అవుతారు అనుకున్న సమయంలో సీఐడీ పోలీసులు పీటీ వారెంట్ పై అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సీఐడీ కోర్టులో హాజరుర పరిచినప్పుడు 70 ఏళ్ల వయసులో తనను అనేక ప్రాంతాల్లో తిప్పుతున్నారని... అసలు ఎన్ని కేసులు ఉన్నాయో చెప్పడంలేదని వాపోయారు.

షణ్ముఖ వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

ప్రకాశం


# పట్టువదలని విక్రమార్కుడు కందుల

## ఒక వైపు వైద్యం..మరో వైపు ప్రజా సమస్యలు







(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మార్చి 22)
అవును మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి పట్టువదలని విక్రమార్కుడే. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఆయన ఇటీవలనే ప్రజాదర్బార్‌ను ప్రారంభించారు. ఈ క్రమంలో శనివారం మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు గత వారం రోజులు నుంచి ప్రచారం చేశారు. అయితే తీరా ప్రజాదర్బార్ రెండు రోజులు సమయంలోనే శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి తీవ్రమైన వైరల్ ఫీవర్‌కు గురయ్యారు. ఒక వైపు ప్రజాదర్బార్ జరుగుతుందని ప్రచారం నిర్వహించడం, ఇంకో వైపు తీవ్రమైన విష జ్వరానికి గురి కావడంతో వైద్య చికిత్సలు అనివార్యమయ్యాయి. దీంతో ఆయన అంతరంగిక సలహాదారులు, కుటుంబ సభ్యులు ప్రజాదర్బార్ వాయిదా వేసుకోవాలని గట్టిగా చెప్పారు. చికిత్సలు అందిస్తున్న వైద్యులు సైతం ఇదే మాట చెప్పారు. అయినప్పటికీ పట్టువదలని విక్రమార్కుడిలా శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి ఒక వైపు చేతికి సెలైన్ బాటిల్ ఎక్కించుకుంటూనే మరో వైపు సుమారు 150 అర్జీలు వివిధ సమస్యల పై స్వీకరించారు. ఆ అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అప్పటికి అప్పుడే పంపించి వేశారు. దీంతో ప్రజలు సైతం అవాక్కయ్యారు. నాయకుడంటే ఇలానే ఉండాలంటూ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తనకు నియోజకవర్గ ప్రజలే ముఖ్యమన్నారు. ప్రతి చిన్న సమస్యలను పరిష్కరించాలనేదే తన తపన అని తెలిపారు. రోడ్డు ప్రమాదానికి గురైనప్పుడు సైతం తాను ప్రజలకు అందుబాటులో ఉన్నానన్నారు. అదే విధంగా ఇచ్చిన మాట ప్రకారం చెప్పిన తేదిన ప్రజాదర్బార్ నిర్వహించాలనే పట్టుతలతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అనునిత్యం ప్రజలకు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డితో పాటు స్థానిక నాయకులు, అధికారురులు, ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 22)
మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని స్వయం సహాయక బృందాల సభ్యులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన ఉన్నతి వడ్డీ లేని రుణాల చెక్కులు మంత్రులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది. స్వయం సహాయక బృందాల సభ్యులకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నాం. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా త్వరలో స్వయం ఉపాధికి రుణాలు ఇవ్వబోతున్నాం. మహిళలకు 50 శాతం సబ్సిడీతో ఈ–ఆటోలు ఇస్తున్నాం, ఈ ఆటోలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీటితో పాటు ట్రాక్టర్లు కూడా ఇస్తాం. గ్రామాలలో పాడిపరిశ్రమను పెంచేందుకు సబ్సిడీకి పాడి ఆవులు, గేదెలు ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి కల్పిస్తున్నాం. హాస్టల్ విద్యార్థులకు బట్టల సబ్బులు, స్నానపు సబ్బులు, షాంపులు, పౌడరు, దువ్వెన కలిగిన కిట్లు ఇవ్వబోతున్నాం. హాస్టళ్లల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి టాయిలెట్‌లు శుభ్రంగా ఉంచని హాస్టల్ వార్డెన్లకు ఫైన్లు వేశాం. ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. కొండపి నియోజకవర్గంలోనే రూ.25 వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామన్నారు. రోడ్లు లేని

4

# సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం

## రాష్ట్ర సాంఘీ, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 22)
సమస్త జీవకోటికి నీరే ప్రాణాదారమని, జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో అన్నీ వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. శనివారం కొండపి నియోజక వర్గం, సింగరాయకొండ మండలం, కనుమళ్ళ గ్రామంలో నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఫారం పాండ్ ( రైతువారి కుంట)కు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలిసి రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి భూమి పూజ చేసి, నీటి సంరక్షణ పై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సింగరాయకొండలో రూ.2.30 లక్షలతో నిర్మించిన ఫారం పాండ్‌ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఈ రోజు ఒంగోలు లోని డ్వామా కార్యాలయంలో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, డ్వామా ఇరిగేషన్, భూగర్భ జల శాఖ ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల అధికారులు సమన్వయంతో జిల్లాలో నీటి సమస్య ఎక్కడ నెలకొని వున్నా ఆ సమస్యకు పరిష్కారం చూపేలా ఈ జల శక్తి కేంద్రం పని చేస్తుందన్నారు. దీంతో పాటు సింగరాయకొండ మండలం, కనుమల్ల గ్రామంలో ఫారం పాండ్ నిర్మాణానికి భూమి పూజ, అలాగే సింగరాయకొండలో (తరువాయి 4లో...)

# రైతుల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమాలు

## రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 22)
జిల్లాలో అన్ని వర్గాల ప్రజలను ముఖ్యంగా రైతుల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమాలను పటిష్ఠంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఒంగోలులోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జల శక్తి కేంద్రాన్ని శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ లతో కలిసి మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాల నమూనాలను పరిశీలించారు. అనంతరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో నిర్మించనున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా డ్వామా కార్యాలయంలో జలశక్తి కేంద్రాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ప్రకాశం జిల్లా మొత్తం క్షామపీడిత ప్రాంతమని, జిల్లాలో నీటి సంరక్షణ చాలా అవసరం అని అన్నారు. భావితరాలకు నీటిని అందించాల్సిన భాధ్యత మనందరి పై ఉందన్నారు. నేడు అత్యంత సంపద ఏదైనా ఉందంటే అది నీరేనని మంత్రి అన్నారు. సమస్త జీవకోటికి నీరే ప్రాణాదారమని, భావితరాలకు నీరందించాల్సిన బాధ్యత మనదే అని మంత్రి అన్నారు. ప్రజలకు జీవనాధారమైన నీటి సంపదను సంరక్షించుకోవాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. వాతావరణ సమతుల్యం దెబ్బతిన దం, పచ్చదనాన్ని నిర్మూలించడం వంటి కారణాల వలన నేడు మనమంతా నీటిని నిల్వ చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. భూగర్భ జలాలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా కరువు ప్రాంతాల్లో పంటకుంటలు, చెక్ డ్యామ్‌లు, ఇంకుడు గుంతల నిర్మాణాలతో పాటు ఇంటి రూఫ్ వాటర్ ని నిల్వ చేసేలా చర్యలు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. జిల్లాలో వాటర్ గణాంకాల ప్రకారం 12 మండలాల్లో 93 గ్రామాల్లో భూగర్భ జలాలు బాగా అడుగంటినవని, ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపుకు నీటి సంరక్షణ చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. డ్వామా అధికారులు నీటి సంరక్షణ కార్యక్రమాల పై ప్రజలకు అవగాహన కల్పించడంతో జిల్లాలో నీటి సంరక్షణ కార్యక్రమా లను పటిష్ఠంగా అమలు జరిగేలా కృషి చేయాలన్నారు. భూగర్భ జలాలు పెంపొంది ంచేందుకు చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లా నీటి యాజ్య మాన్య సంస్థ తో పాటు ఇరిగేషన్, గ్రామీణ మంచి నీటి సరఫరా, భూగర్భ జల శాఖలను సమన్వయం చేస్తూ డ్వామా కార్యాలయం లో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ కేంద్రం నుండి జిల్లాలో నీటి సంబంధిత సమస్యలతో పాటు నీటి సంరక్షణకు చేపట్టే కార్యక్రమాలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. (తరువాయి 4లో...)

# బస్సు ప్రమాద కారణాల పై ఎస్పీ ఆరా

## గాయపడిన విద్యార్థులను పరామర్శించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ

## రహదారి భద్రత సూత్రాలను పాటిస్తూ సురక్షితంగా, క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 22)
కృష్ణాజిల్లా, మచిలీపట్నంకు చెందిన విద్యార్థులు 45 మంది బాలురు, 43 బాలికలు, 11 మంది ఉపాధ్యాయులు సైన్స్ ఫెయిర్ నిమిత్తం ఈ నెల 19వ తేదీన మచిలీపట్నం నుంచి మూడు బస్సులలో బయలుదేరారు. 20వ తేదీన చెన్నై లో లెదర్ టెక్నాలజీ కాలేజీ, 21న తిరుపతిలో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, జూ పార్క్, పలు ప్రదేశాలను సందర్శించి, సైన్స్ ఫెయిర్ ముగించుకుని తిరుగు ప్రయాణంలో 21న రాత్రి సుమారు 10 గంటలకు 3 బస్సులలో బయలుదేరిన వారు ఏపీ 16 టీసీ 5700 నెంబర్ కలిగిన బస్సు ప్రకాశం జిల్లా ఎన్‌హెచ్216 జాతీయ రహదారి తెల్లవారుజామున నాగులుప్పలపాడు ఉప్పుగుండూరు మధ్య ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది. ఈ సమయంలో బస్సులో ప్రయాణిస్తున్న 12 మంది విద్యార్థులకు స్వల్ప రక్త గాయాలు అయ్యాయి. విద్యార్థులను 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో గాయపడి రిమ్స్ హాస్పిటల్లో వైద్య చికిత్స పొందుతున్న 12 విద్యార్థులను, ఉపాధ్యాయులను ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ స్వయంగా వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని ఆరా తీసి, ప్రమాదం జరిగిన తీరును, ప్రమాదానికి గల కారణాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఆందోళన చెందవద్దని, మనోధైర్యంతో ఉండాలని, వారికీ ధైర్యం నింపి, వీలైనంత త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఆసుపత్రిలోని డాక్టర్లతో మాట్లాడి మెరుగైన ట్రీట్మెంట్ అందించాలని సూచించారు. అలాగే జిల్లా ఎస్పీ (తరువాయి 4లో...)

# సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారం





ఫారం పాండ్ నిర్మాణాలు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ప్రజలు కూడా ప్రభుత్వం చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో భాగ స్వాములు కావాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ నీటి సంరక్షణ కార్యక్రమాల్లో భాగంగా రానున్న 3, 4 నెలల కాలంలో 30 వేల ఇంకుడు గుంతలు, అదే విధంగా 9,500 ఫారం పాండ్ నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. వీటన్నిటిని 4 నెలల్లో పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సింగరాయకొండలో ప్రారంభించుకున్న ఫారం పాండ్ కు సంబంధించిన రైతు ఎంతో యాక్టివ్‌గా ముందుకు వచ్చి ఫారం పాండ్ ను నిర్మించుకోవడంతో ఈ ఫారం పాండ్ సంబంధిత రైతుకు ఎంతో ఉపయోగంగా పడుతుందన్నారు. జిల్లాలోని ప్రతి రైతులు ముందుకు వచ్చి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని ఫారం పాండ్ లను నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమాల్లో డ్వామా పిడి జోసఫ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మించిన ఫారం పాండ్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. వీటన్నిటి లక్ష్యం ఒక్కటేనని, నీటిని సంరక్షించుకుంటూ ప్రతి నీటి బొట్టును భూమిలో ఇంకే విధంగా చర్యలు చేపట్టడం, నీటి వృధా కాకుండా చర్యలు తీసుకోవడమేనని మంత్రి అన్నారు. ప్రకాశం జిల్లా కరువు కాటకాలు ఎక్కువగా వున్న ప్రాంతమన్నారు. ఈ రోజు నీరు ఉంటేనే జీవకోటి మనుగడ సాధ్యమని ప్రజలంతా గుర్తించి జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. 2017-18 కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కనుమల్ల చెరువులో నీరు చెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించి నీటి సంరక్షణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. తదుపరి నీటి సంరక్షణ కార్యక్రమాలు ఆగిపోవడం జరిగిందని, తిరిగి నీటి సంరక్షణ కార్యక్రమాలను చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కర్నూలు జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీలైనంత మేరకు రైతులను భాగస్వాములను చేసి ప్రతి రైతు పొలంలో ఫారం పాండ్‌లను నిర్మించుకోనేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఎంత మంది రైతులు ఫారం పాండ్ నిర్మాణానికి ముందుకువస్తే అంతమందికి

# బస్సు ప్రమాద కారణాల పై ఎస్పీ ఆరా













విద్యార్థులతో మాట్లాడి, వారి తల్లిదండ్రుల వివరాలను తెలుసుకొని, వారి ఫోన్ నెంబర్లకు ఎస్పీ తన ఫోన్ ద్వారా కాల్ చేసి మాట్లాడి, వీడియో కాల్ ద్వారా వారి పిల్లలతో మాట్లాడించారు. జరిగిన సంఘటన గురించి తెలియచేసి స్వల్ప గాయాలు తగిలాయని వాళ్ళ తల్లిదండ్రులకు విద్యార్థులు తెలిపారు. జిల్లా ఎస్పీ తల్లిదండ్రులతో కూడా మాట్లాడి స్వల్ప గాయాలు తగిలాయని ఆందోళన చెందవద్దన్నారు. మరొక బస్సులో విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానానికి పంపిస్తామన్నారు. అనంతరం విద్యార్థులకు ఫ్రూట్స్, అవసరాల నిమిత్తం ఉపాధ్యాయునికి నగదు కూడా అందజేశారు. పోలీసు శాఖ అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరల జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ , నిబంధనలను తూచా తప్పక పాటించాలని, డ్రైవర్లు వేగ పరిమితుల పట్ల జాగ్రత్త వహించి పరిమితమైన వేగంతో వెళ్లాలని, రహదారి భద్రత సూత్రాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలు, యాత్రికులు ప్రతి ఒక్కరూ ప్రయాణ జాగ్రత్తలు పాటించాలని, వాహనాలు నడిపే సమయంలో సహనంతో ఉండి సురక్షితంగా, క్షేమంగా గమ్యాన్ని చేరాలని కోరారు. జిల్లా ఎస్పీ ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా అజయ్ కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు, ఎస్ఐలు శ్రీకాంత్ బాబు, అజయ్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.


# రైతుల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమాలు





రాబోవు మూడు, నాలుగు నెలల్లో నీటి సంరక్షణ పనులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన్ కల్పించడంతో పాటు నీటి సంరక్షణ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకరరావు, భూగర్భ జలశాఖ డిడి విద్యాసాగర్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి




గ్రామాలలో రోడ్లు వేస్తున్నాం. ఎస్సి కాలనీలో సిసి రోడ్ల పాటు విద్యుత్ స్తంభాలు లైట్లు ఏర్పాటు చేస్తున్నాం. జిల్లా కాలంలో రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ప్రజలు తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి కోరారు.




## ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే కూటమి లక్ష్యం

### కేఎస్ఎస్ ద్వారా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి

### కేడర్‌కు దిశా నిర్దేశం చేసిన యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌చార్జి ఎరిక్షన్ బాబు






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 22)
యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల పార్టీ శ్రేణుల సమావేశంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా (కేఎస్ఎస్)కుటుంబ సాధికార సారథులను ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కేడర్‌కు పిలుపునిచ్చారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఒక సారథి ఉంటారని వారికి ప్రభుత్వ కార్యక్రమాలను తెలియజేయడంతో పాటు పార్టీ బలోపేతానికి సారథి కృషి చేస్తారని ఎరిక్షన్ బాబు తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని, కార్యకర్తకు ఏ కష్టం వచ్చిన ముందుండి ఆదుకుంటానని ఎరిక్షన్ బాబు కేడర్ కు ధైర్యం అందించారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేకూర్చడమే లక్ష్యమని ఎరిక్షన్ బాబు తెలిపారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వాసవి విద్యానికేతన్‌లో శక్తి టీం వారి శిక్షణ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 22)



స్థానిక మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ నందు డైరెక్టర్ ప్రిన్సిపల్ కే.రంగయ్య ఆధ్వర్యంలో ఎస్ఐ రాజమోహన్ రావు ఆదేశాలను అనుసరించి వారి సిబ్బంది రవి, నాయక్ , పావని, కరాటీ మాస్టర్ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో శక్తి టిమ్ వారు వాసవి విద్యానికేతన్ విద్యార్థినులకు ఆత్మ సంరక్షణ మీద శిక్షణ ఇచ్చారు. అత్యవసర పరిస్థితులలో ఏ విధంగా సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవాలో శ్రీనివాసరెడ్డి తర్ఫీదు ఇచ్చారు. అదే విధంగా సుమారు 40 మంది పైనీ మహిళా ఉపాధ్యాయినులకు ఎస్ఓఎస్ యాప్ డౌన్‌లోడ్ చేపించి అందులో ఉన్న అత్యవసరమైన నంబర్లు 112, 181, సైబర్ క్రైమ్ నేరాలకు 1930, 24 గంటలు అందుబాటులో ఉండే 1098 లకు ఏ విధంగా కంప్లైంట్ ఇవ్వాలో పోలీస్ సిబ్బంది పావని వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ కే.రంగయ్య ఇటువంటి శిక్షణలు మహిళా సిబ్బందికి, విద్యార్థినులకు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలను చేపట్టిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి కూటమి ఆత్మీయ సమావేశానికి తరలిరండి

### మండల టిడిపి నాయకులు ఉడత హజరత్తయ్య

(షణ్ముఖ వెలుగు, చేజర్ల, మార్చి 22)



ఆత్మకూరు నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సముదాయం ఎదురుగా ఉన్న స్టేడియం ప్రక్కన గ్రౌండ్ నందు "ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశం" 23వ తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అనంతరం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం ఉంటుందని ఈ ఆత్మీయ సమావేశానికి చేజర్ల మండలానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొనాలని గొల్లపల్లి 24 ఎల్ కాలువ అధ్యక్షుడు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఉడత హజరత్తయ్య శనివారం కూటమి కార్యకర్తలకు, టిడిపి అభిమానులకు విజ్ఞప్తి చేశారు.

## సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో గంజాయి కలకలం

(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మార్చి 22)



తిరుపతి జిల్లా దొరవారిసత్రం కామాఖ్య టు యశ్వంతపూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21న శుక్రవారం దొరవారి సత్రం వద్ద సాంకేతిక లోపంతో ఆగింది. చెకింగ్ జరుగుతుందేమోనని అనుమానించిన గంజాయి స్మగ్లర్లు రైలు నుంచి ఓ బ్యాగ్‌ను బయటకు విసిరేశారు. ఈ దృశ్యాన్ని గమనించిన దొరవారిసత్రం స్టేషన్ మాస్టర్ వెంటనే పోలీసులు సమాచారం అందించారు. అప్రమత్తమైన సులూరుపేట జిఆర్‌పి ఎస్సై వై.చెన్నకేశవ నేతృత్వంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునే బ్యాగును పరిశీలించగా అందులో నాలుగు కేజీల గంజాయి బయటపడింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

# నీటి సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత నీటి వృథాను అరికడదాం

## జీవకోటి మనుగడకు చేయూత ఇద్దాం

## చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 22)
సకల జీవరాశి మనుగడకు మూలాధారమైన నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని పులి వెంకటరెడ్డి పార్కు నందు జల సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జల వనరులను పెంచడానికి వాననీటి సంరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ఉపరితల జలం మన అవసరాలకు సరిపోవడం లేదని, భూగర్భ జలాల పెంపునకు ప్రభుత్వాలు చేపట్టిన చర్యలలో పాల్గొనాలని పేర్కొన్నారు. జల వనరులను సంరక్షించి ప్రకృతిని కాపాడుకోవడానికి అందరూ బాధ్యతగా ఉండాలని ఆయన తెలిపారు. వర్షపు నీటిని వృథా చేయకుండా ఒడిసి పట్టుకోవాలని అన్నారు. ప్రతి పట్టణం లో, గ్రామంలో కొళాయిల వద్ద, నీటి సరఫరా ట్యాంకుల వద్ద నీరు వృథా కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, రిటైర్డ్ టీచర్ వెంకట సుబ్బయ్య, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నైట్ హాల్ట్ బస్సు ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్యే ఇంటూరికి కరేడు గ్రామస్తుల వినతి



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 22)
కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని కరేడు గ్రామ ప్రజలు కలిసి గ్రామానికి నైట్ హాల్ట్ బస్సు ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. సుమారు 30 సంవత్సరాల నుండి నైట్ హాల్ట్ బస్సు సౌకర్యం ఉండేదని, సంవత్సరం నుండి బస్సును తొలగించి ప్రజలను ఇబ్బంది పెడుతున్న సందర్భంగా శాసనసభ్యుని దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఆర్టీసీ అధికారులతో ఫోన్లో గ్రామ ప్రజల సమక్షంలో మాట్లాడటం జరిగింది. అధికారులు వెంటనే ఆర్టీసీ అధికారులు త్వరలో ఏర్పాటు చేస్తామని చెప్పినందున ప్రజలు హర్ష వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కరేడు ఎంపీటీసీ సభ్యులు మెట్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కస్తూర్తి సుబ్బారావు, మాజీ ఎంపీటీసీ మిరియం శ్రీనివాసులు, బిజెపి జిల్లా నాయకురాలు చిట్టా తిరుమల, కన్నా ప్రసాదు, పాలేటి కోటేశ్వరరావు, భుజంగరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, మార్చి 22)
మండలంలోని రావెల్లవారిపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025-2026 ప్రవేశాలకు 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంత్సరంనకు బిఇ పి సి నందు ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఆర్. నాగమణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్షణ అధికారి బి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం నుండి ఏప్రిల్ 11 వ తేది వరకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సవత్సరంలో 40 సీట్లు కాళీలు వున్నాయి అని తెలిపారు. వివరాలకు కె జి బి వి. ఏ పి. సి యాఫ్ ఇన్ సైట్లో దరఖాస్తులు చేసుకోవాలని, లేదా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ ఆర్ నాగమణిని సంప్రదించాలని తెలిపారు.


# బెట్టింగ్‌లకు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకోవద్దు




(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, మార్చి 22)
క్రికెట్ ఐపీఎల్ మ్యాచ్‌లు మొదలవుతున్నందువలన ప్రజలు బెట్టింగ్‌లకు అలవాటుపడి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని కొండపి ఎస్ఐ ప్రేమ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. బెట్టింగ్ పెట్టినట్లుగా తమకు సమాచారం వచ్చిన ఎడల దొరికిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు హెచ్చరించారు.

# ఘనంగా మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి

## దివ్యాంగులకు 40 స్కూటీలను అందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్









(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 22)
విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పెదనాన్న మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి వేడుకలు అద్దంకి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. తొలుత యద్దనపూడి గ్రామానికి చేరుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్థానికంగా ఉన్న పెదనాన్న హనుమంతరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అద్దంకి చేరుకున్న మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అద్దంకి పురపాలక సంఘం కార్యాలయంలో గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. దాతలు ఎస్‌ఆర్‌ఆర్, అసిస్ట్ ఇండియా సంస్థల సహాయ, సహకారాలతో సేకరించిన సుమారు 40 త్రిచక్ర స్కూటీ లను దివ్యాంగులకు మంత్రి గొట్టిపాటి అందించారు. అనంతరం లబ్ధిదారులైన 17 మంది కి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. దివ్యాంగులకు స్కూటీలు అందించడానికి ముందుకు వచ్చి, అద్దంకి నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేసే కార్యక్రమంలో భాగమైనందుకు దాతలను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అభినందించారు. అద్దంకి అభివృద్ధికి దాతలు ముందుకు రావడం శుభ పరిణామమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గతంలో కూడా సిఎస్‌ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి గుర్తు చేశారు. నియోజకవర్గంలోని చాలా ప్రాంతాల్లో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చకచకా జరుగుతోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 9 కమిటీ హాల్‌లో నిర్మించినట్లు మంత్రి వెల్లడించారు. వచ్చే ఏడాదికి మరో 10 కమ్యూనిటీ హాల్ లను అందుబాటులోకి తీసుకురానున్నట్లు స్పష్టం చేశారు. దాతల సహకారంతో అద్దంకి నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి మహిళా విద్యార్థికి ఉచితంగా సైకిళ్లను అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అద్దంకి నియోజకవర్గంలో వ్యాపారులు వ్యాపారం చేసే పరిస్థితులు లేవని మంత్రి గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వ్యాపారులకు అండగా నిలుస్తోందని తెలిపారు. స్థానికంగా ఉండే యువతకు ఉపాధి కల్పించేందుకు ఎవరు ముందుకు వచ్చిన వారికి మద్దతు ఇచ్చి ప్రోత్సహిస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమం అనంతరం ప్రజావేదిక నిర్వహించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కారించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నియోజకవర్గంలో కొంత మంది దీపం పథకం లబ్ధిదారులకు సబ్సిడీ అందడం లేదు అనే విషయాన్ని మంత్రి గొట్టిపాటి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సచివాలయం ఉద్యోగులతో చర్చించి ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు సబ్సిడీ అందేలా ఆదేశాలు జారీ చేశారు.

# మాచర్ల మున్సిపల్ 2025-26 అంచనా బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మార్చి 22)
రూ.14,76,79,500 వసూళ్ళతో, రూ.13,04,30,000 ఖర్చుతో, రూ.1,72,49,500 మిగులుతో మాచర్ల మున్సిపల్ 2025-26 అంచనా బడ్జెట్కు కౌన్సిల్ అమోదం తెలిపింది. శనివారం ఉదయం స్థానిక మున్సిపల్ బడ్జెట్ ప్రత్యేక సమావేశం చైర్మన్ పోలూరి నరసింహారావు అధ్యక్షతన జరిగింది. 2024-25 సవరించిన బడ్జెట్ అంచనా వసూళ్ళు రూ.3,06,06,959కు గాను ఒక్కసారిగా వసూళ్ళు రూ.5,70,76,541 పెంపు జరిగి రూ.14,76,79,500 మొత్తం వసూళ్ళుగా చూపించారు. నగదు, బ్యాంక్ నిల్వను రూ.7,84,81,755 చూపించారు. అవుట్ సోర్సింగ్ జీతాలు రూ.4.67 కోట్లుడు చేరుకున్నాయి. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కలిపి ప్రజా ఆరోగ్య కార్యకలాపాలకు రూ.4.46కోట్లు కేటాయించారు. బిల్డింగ్ అప్లికేషన్స్లై ఆదాయంగా రూ.90 లక్షలు, సచివాలయాల అద్దెలు, విద్యుత్‌ఛార్జీల క్రింద వ్యయం రూ.1,58,40,000 గా చూపారు. కుళాయి ద్వారా మంచినీటి సరఫరా చేసినందుకు నీటి పన్ను వసూళ్ళను రూ.2,15,44,000గా చూపారు. స్థిరాస్తుల బదిలీకి స్టాంప్ డ్యూటీపై సర్చార్జీ ఆదాయం రూ.2.50కోట్లుగా చూపారు. షాపింగ్ కాంప్లెక్స్ అద్దె రూ.33 లక్షలగా చూపారు. మార్కెట్ అద్దె రూ.11 లక్షలుగా చూపారు. మ్యుటేషన్ ఫీజు ద్వారా ఆదాయం రూ 20 లక్షలు చూపారు. అస్థులు సాధారణ పన్నుల ద్వారా రూ.2.74కోట్లు, ఖాళీ స్థలాల పన్ను రూ.39.12 లక్షలు, అస్థులు నీటి పన్ను ద్వారా రూ.1.03కోట్లు, అస్థులు విద్యా పన్నుగా రూ.13.84 లక్షలుగా చూపారు. లైటింగ్ పన్ను రూ.80 లక్షలు, స్కావెంజింగ్ పన్ను రూ.54.80లక్షలు, మురుగునీటి పన్నుగా రూ.54. 80 లక్షలు చూపారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ డి వేణుబాబు తదితరులు పాల్గొన్నారు.



# రైతులను మోసం చేయకండి మాజీ మంత్రి కాకాణి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 22)
రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని మాజీ మంత్రి, నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా, ప్రకటనలకే పరిమితం అవుతున్నారని ఆరోపణలు గుప్పించారు. సోమిరెడ్డి మొక్కుబడిగా నిర్వహించిన గొలగమూడి పర్యటన చూసి, రైతులు ఆవేదన పడుతున్నారన్నారు. సోమిరెడ్డి డ్రామాలు ఆపి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. సర్వేపల్లి నియోజకవర్గం, వెంకటాచలం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో శనివారం సమావేశమై కాకాణి ఈ వ్యాఖ్యలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గత ఏడాది పుట్టి (850 కేజీలు) ధాన్యం 25వేల రూపాయలకు అమ్ముడుపోతే, నేడు కూటమి ప్రభుత్వంలో ధర 16 వేలకు పడిపోయిందన్నారు. రైతులకు కనీసం గిట్టుబాటు ధర పుట్టి(850కేజీలు)కి రూ.19,720లు కల్పించవలసి ఉండగా, దళారులు పుట్టి (850 కేజీలు)16 వేలకు దోచుకుంటున్నారు. దళారులు పుట్టి (850కేజీలు) 16 వేలకు దోచుకుంటుంటే, అధికారులు, ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తూ, మిన్నకుండిపోవడం తప్ప, రైతులను ఆదుకునే ప్రయత్నం చేయడం లేదు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇప్పించేందుకు అధికారంలో లేకున్నా, బాధ్యత కలిగిన ప్రతిపక్ష పార్టీగా ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి, మద్దతు ధర ఇప్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రైతులకు ధాన్యం అమ్మకాలలో గిట్టుబాటు ధర లభ్యం కాకపోతే, మా దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే, అధికారులతో మాట్లాడి గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు. వైసీపీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారులను ఎవ్వరినీ విడిచిపెట్టమన్నారు. పోలీసులు అనుచితంగా ప్రవర్తిస్తే నా దృష్టికి తీసుకు వస్తే, న్యాయస్థానాలను ఆశ్రయించి, ప్రైవేట్ కేసులు వేస్తాం. అధికారులు అన్యాయంగా, అక్రమంగా ఎవరి పట్ల ప్రవర్తించినా, సంఘటితంగా అందరూ వెళ్లి అధికారులను నిలదీసి, అన్యాయాలను ఎదిరిద్దాం.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో స్థానిక నాయకులు, కార్యకర్తలు సూచనల మేరకు, బాధ్యత కలిగిన వారిని గుర్తించి, పార్టీ కమిటీలలో స్థానం కల్పిస్తాం.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటూ, కూటమి ప్రభుత్వంలో అవినీతి విధానాలను అసహ్యించుకుంటున్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, ఏ సమస్య వచ్చినా అండగా నిలిచి, పోరాటాలకైన సిద్ధంగా ఉంటామని మాజీ మంత్రి కాకాణి తెలిపారు.





# కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పని చేయాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 22)
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మార్కాపురం మండల కార్యకర్తల సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి కార్యకర్తగా తన శక్తి మీద పనిచేయాలని నాయకులు దానికి తోడ్పాటు అందించాలని కార్యకర్తలను కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి చోట విజయం సాధించాలని దానికి ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని కోరారు. ప్రతి గ్రామంలో 60 ఓట్లకు ఒక కుటుంబ సాధికారిక సభ్యున్ని లను వచ్చే నాలుగు రోజుల్లో ఏర్పాటు చేసుకోవాలని ఇది ప్రతి ఒక్కరి కర్తవమని కష్టపడి పనిచేసే వారిని కేఎస్ఎస్ సభ్యులుగా నియమించాలి అని కోరారు. అనంతరం స్కాన్ చేసి నియోజకవర్గం వ్యాప్తంగా మెంబెర్షిప్ కార్డులు కార్యకర్తలకు పంచాలని పిలుపునిచ్చారు.

# ఎరిక్షన్‌బాబు ఆదేశాల మేరకు కుటుంబ సాధికార సారథి సమావేశం



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మార్చి 22)
యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అధ్యక్షతన పుల్లలచెరువు మండలంలోని తెలుగుదేశం పార్టీ తరుపున కెయస్‌యస్ సమావేశం జరుగుతుందని పుల్లల చెరువు పార్టీ మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం యర్రగొండపాలెం పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు (కెఎస్‌ఎస్) కుటుంబ సాధికార సారథి అనే అంశంపై సమావేశం జరుగుతుందని ప్రసాదరావు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కన్వీనర్ అయ్యావుల ప్రసాదరావు కోరారు.

# ప్రమాదకర గర్భిణుల వివరాల యోగ క్షేమాలను పర్యవేక్షించాలి

## రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 22)

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి వారి ఛాంబర్ నందు శనివారం వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మాత శిశు సంరక్షణ సేవలపై డి.యమ్.హెచ్.ఓ., ప్రోగ్రామ్ అధికారులు, సీనియర్ వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రములపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా గర్భిణుల నమోదు , పూర్తివ్యాధి నిరోధక టీకాలు, ఉత్త వయసు ప్రసవాలపై సమీక్షా నిర్వహించారు. గర్భిణులు నాలుగు చెకప్స్ నిర్వహించాలని సూచించారు. సాధారణ కష్టతర కాన్పులకు అవసరమైన మౌళిక వసతులను అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేయవలసినదిగా ఆదేసించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రముల పరిధిలో నమోదైన అందరు గర్భవతులకు ప్రణాళిక ప్రకారం అన్ని వైద్యసేవలు సకాలంలో అందించి వివరములను యమ.సి.పి. కార్డు , ఆర్.సి.హెచ్ రిజిస్టర్ , హెచ్.యమ.ఐ.ఎస్. పోర్టల్ నందు నమోదు చేయవలసినదిగా సూచించారు. నమోదైన గర్భవతులలో ప్రమాదకర గర్భిణులను గుర్తించి వారికీ బర్త్ ప్లాన్ తయాలు చేయవలసినదిగా సూచించారు. ప్రమాదకర గర్భిణుల వివరములను సేఫ్ డెలివరీ క్యాలండర్ నందు నమోదు చేసి వారి యోగ క్షేమాలను పర్యవేక్షించు బాధ్యతను ఆరోగ్య పర్యవేక్షకులకు అప్పగించాలని ఆదేశించారు. లక్షసాధన కోసం సోషల్ బెహవిఔరల్ చేంజ్ కమ్యూనికేషన్ ద్వారా ప్రజలలో మార్పు తీసుకొని వచ్చి వారు అన్ని ఆరోగ్య సేవలను పొందినట్లుగా చేయవలసినదిగా ఆదేశించారు. బాల్య వివాహాలను నివారించడంలో లైన్ డిపార్ట్మెంట్ వారి సహాయక, సహకారములు తీసుకొనవలసినదిగా ఆదేశించారు. ప్రభుత్వం వారు కేటాయించిన లక్ష్యములను జనాభా ప్రకారం సాధించవలెనని తెలిపారు. ప్రవేట్ ఆసుపత్రులలో జరుగుచున్న ప్రసవములపై అడిట్ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో పనిచేయుచున్న వైద్యాధికారులకు అంజనీ జాతీయ ఆరోగ్య కార్యక్రముల లక్ష్యాలను సమానముగా విభజించి వారు లక్షములను సాధించుటకు ఆచరణ ప్రణాలికను తయారు చేయవలసినదిగా ఆదేశించారు. యన్.సి.డి.3.0 ప్రకారం అన్ని గృహాలలో 18 సంవత్సరములపై ఉన్నవారిని సర్వే చేసి కాన్సర్ పరీక్షలు నిర్వహించి అర్హులైన వారిని సర్వజన ఆసుపత్రుల్లో ఎరుపాటు చేసిన కాన్సర్ పరీక్షలకోసం అక్కడకు పంపవలసినదిగా కోరారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాహాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రవేట్ ఆసుపత్రుల యజమానం వారు వారి ఆసుపత్రిలో జరిగే ప్రసవములో గుర్తించిన సంకరమణ వ్యాధుల వివరములను ఐ.డి.ఎస్.పి. పోర్టల్ నందు సకాలములో వివరములను సమర్పించాలన్నారు. సాధారణ కష్టతర కాన్పులకు అవసరమైన మౌలిక వసతులను అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రముల పరిధిలో నమోదైన అందరు గర్భవతులకు ప్రణాళిక ప్రకారం అన్ని వైద్యసేవలు సకాలంలో అందించి వివరాలను ఎంసీపీ కార్డు , ఆర్.సి.హెచ్ రిజిస్టర్, హెచ్.యమ.ఐ.ఎస్. పోర్టల్ నందు నమోదు చేయాలని సూచించారు. నమోదైన గర్భిణులలో ప్రమాదకర గర్భిణీస్త్రీలను గుర్తించి వారికి బర్త్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. ప్రమాదకర గర్భిణీస్త్రీల వివరాలను సేఫ్ డెలివరీ క్యాలండర్ నందు నమోదు చేసి వారి యోగ క్షేమాలను పర్యవేక్షించే బాధ్యతను ఆరోగ్యపర్యవేక్షకులకు అప్పగించి ప్రతిరోజు సమకూర్చవలసినదిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ పి పద్మజ, డిపిఎంఓ డాక్టర్ సౌజన్య, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ సుజన, డాక్టర్ హేమంత్, సీనియర్ వైద్యాధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై వైసీపీ వైఖరేంటో చెప్పాలి

### యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 22)

ఎస్సీ వర్గీకరణపై వైసీపీ వైఖరేంటో చెప్పాలని యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్, రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట కట్టుబడి ఎవరికి నష్టం జరగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ చేపట్టారన్నారు. వర్గీకరణపై నోరు మెదపని జగన్ పంచన చేరి వర్గీకరణ చేసిన చంద్రబాబును విమర్శించడానికి మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్‌కి సిగ్గుగా లేదా అని దుయ్యపట్టారు. అసెంబ్లీలో వర్గీకరణపై చర్చకు జగన్ ఎందుకు హాజరుకాలేదని ప్రశ్నించారు. అసలు వర్గీకరణపై వైసీపీ వైఖరేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. సురేష్ ఇకనైనా జగన్‌కి బానిసత్వం చేయడం మాని ఆత్మగౌరవంతో బతకడం నేర్చుకోవాలని ఎరిక్షన్ బాబు సూచించారు.

## సేద్యపు నీటి కుంటకు శంకుస్థాపన చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 22)

మండలంలోని దేవరాజుగాట్టు పంచాయతీ శివాపురం గ్రామం వద్ద సేద్యపు నీటి కుంట (ఫారంఫాండ్) ను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పంటలకు ఈ నీటి కుంటలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అవసరమైన రైతులు ప్రతి ఒక్కరూ నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధికారులు, జాన్ సుందరం, ఏ పీవో నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు మెట్టు శ్రీనివాస రెడ్డి, మాజీ జెడ్పీటీసీ గుమ్మ గంగ రాజు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గొట్టం శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్ర గుంట్ల నాగేశవరరావు, మాజీ జెడ్పీటీసీ రవి,సర్పం రామ కృష్ణా రెడ్డి,మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్‌లో కోర్సుల ప్రారంభంపై వినతిపత్రం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 22)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరులో శనివారం జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ ఐ ఓ డాక్టర్ అదూరు శ్రీనివాసులుని, జిల్లా వృత్తి విద్యా అధికారి, ఇంటర్మీడియట్ విద్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కే. మధుబాబుని కలిసి సైన్స్ విద్యార్థులకు ఎంపీసీ, బైపీసీ గ్రూప్ కలిపి ఎంబైపీసీ ప్రారంభిస్తున్నట్లుగా, ఆర్ట్స్ విద్యార్థుల కోసం సిఈసి, హెచ్ఈసి గ్రూప్ కలిపి సిహెచ్ఈసి గ్రూప్ ప్రారంభించాలని వినతిపత్రం ఇవ్వటం జరిగింది. దీనివల్ల భవిష్యత్తులో విద్యార్థికి మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అధికారులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చరిత్ర అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గారపాటి గోపీచంద్ ప్రకాష్, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, సంయుక్త కార్యదర్శి పెంచలయ్య, మహిళా కార్యదర్శి కృష్ణవేణి, కోశాధికారి హనుమంత రాజు, చరిత్ర, పౌర శాస్త్ర, అర్ధశాస్త్ర అధ్యాపకులు విజయలక్ష్మి, జాన్, శాంతి స్వరూప, వెంకటరమణ, వల్లూరయ్య, సురేష్, రాము, సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.





## ప్రతిపక్ష హోదా లేని పార్టీల నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

### ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుషేక్ రసూల్ మహమ్మద్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 22)

విజయవాడ నుంచి హజ్ యాత్రికులకు ఎంబార్కెషన్ పాయింట్ తొలగించడం అనేది అవాస్తవమని ప్రకాశం జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుషేక్ రసూల్ మహమ్మద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీల నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో హజ్ యాత్ర చేయుటకు మన రాష్ట్రం నుంచి 1630 మంది యాత్రికులను హజ్ కమిటీ ఆఫ్ ఇండియా వారు ఎంపిక చేయడం జరిగింది. ఇందులో, యాత్రికులు, తమ వ్యక్తిగత కోరికపై వివిధ విమానాశ్రయాల ద్వారా ప్రయాణం చేయుటకు ఆన్ లైన్ లో తమ దరఖాస్తు నమోదు చేయుటకు రెండు అప్షన్ లు ఇవ్వడమైనది. అప్షన్‌ల వారీగా, వివిద ఎంబార్ కేషన్ పాయింట్ల నుంచి బయలుదేరు యాత్రికుల వివరాలు క్రింది విధంగా ఉన్నాయన్నారు. హైదరాబాదు ఎంబార్కేషన్ పాయింట్-1096 , బెంగళూరు ఎంబార్కేషన్ పాయింట్-454, విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ - 71, ఇతర ఎంబార్కేషన్ పాయింట్ల నుండి - 9 అయితే, పై తెలిపిన 71 మంది హజ్ యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్కు బదులుగా హైదరాబాదును రెండవ ప్రాదాన్యతగా ఇది వరకే ఎన్నికొని ఉన్నారు. విమానయాన శాఖ ద్వారా కేవలం హజ్ యాత్రికులకు మాత్రమే ప్రత్యేక విమనాలు కేటాయించడం జరుగుతుంది. కానీ, సంఖ్యాపరంగా విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి కేవలం 71 మందికి మాత్రమే ప్రత్యేక చాప్టర్ విమానం అందుబాటులోకి తీసుకురావడం సాంకేతింగా కుదరదన్నారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా, వారు 71 మంది యాత్రికుల రెండవ ప్రాధాన్యతను అంగీకరించి, వారికి హైదరాబాదు ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రను కొనసాగించేలా అనుమతించిందన్నారు. ఎక్కువ సంఖ్యలో హజ్ యాత్రికులు తమ అప్షన్‌ని విజయవాడ ఎంబార్ కేషన్ పాయింట్‌గా కోరుకుంటే, విజయవాడ నుండి హజ్ యాత్రకు బయలుదేరుటకు అవకాశం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మొత్తం 1630 మంది అంధ్రప్రదేశ్‌కు చెందిన హజ్ యాత్రికుల కోసం హైదరాబాదు, బెంగళూరు నగరాల్లో ప్రత్యేక హజ్ శిబిరాలను ఏర్పాటు చేయడానికి, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడానికి ఇది వరకే శాఖాపరమైన చర్యలు చేపట్టడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముస్లింలకు అండగా ఉంటారే తప్ప బీజేపీతో పొత్తు ఉందని ఒక్కరకం గా పొత్తు లేకపోతే వేరే రకంగా ఉండరని రసూల్ తెలిపారు.

## ప్రతి వర్షపు నీటిని ఒడిసి పట్టాలి

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 22)

ప్రతి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని- ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సూచించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం మండలంలోని గోగులదిన్నె గ్రామంలో ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫారం పాండ్‌కు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ మార్కాపురం మండలమునకు 260 ఫారం పాండ్ గుంతలు మంజూరయ్యాయని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఫారం పాండ్ గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రైతులు వర్షాకాలంలో ప్రతి వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలని ఈ ఫారం ఫండ్ గుంతలతో అది సాధ్యమవుతుందన్నారు. దీని ద్వారా రైతులు తమ పొలాలలో భూగర్భ జలాలు పెరుగుతాయని, బోర్లకు పుష్కలంగా నీరు అందించవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామంజనేయ రెడ్డి, మండల నాయకులు వెంకట్‌రెడ్డి, అధికారులు, గోగులదిన్నె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ మహిళా సంఘ లబ్ధిదారులకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 22)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డిచే నియోజకవర్గంలోని మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలకు సంబంధించిన ఎస్సీ లబ్ధిదారులు 9 మందికి పీఎం అజయ్ ఉన్నతి పథకం ద్వారా 50వేల రూపాయల సబ్సిడీతో కూడిన రుణాలకు సంబంధించిన 13 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేతుల మీదుగా ఎస్సీ మహిళా సంఘ లబ్ధిదారులకు చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏరియా కోఆర్డినేటర్ ఒంగోలు సుధాకర్, తర్లపాడు ఏపీఎం పి రమేష్, మార్కాపురం ఏపిఎం డి పిచ్చయ్య, కొనకనమిట్ల సిసి సాయిలు, పొదిలి సిసి వెంకట్ రెడ్డి, ఎల్సీ నాగభూషణం, మార్కాపురం మండల కన్వీనర్ రామాంజనేయరెడ్డి, తర్లుపాడు మండల కన్వీనర్ చిన్నపరెడ్డి, గోపీనాథ్ వాణిజ్య విభాగం నాయకులు మార్కాపురం సీసీ వి నాగయ్య, మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మకూడదు

### మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి




(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మార్చి 22)

మండలంలోని గొబ్బూరు గ్రామంలో మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి గ్రామంలోని సాయి తేజ ఎంటర్ప్రైసెస్‌ను అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా షాప్ అధికారులతో ఎటువంటి నకిలీ విత్తనాలు , ఎరువులు అమ్మకూడదని చెప్పారు. అలా అమ్మితే దుకాణం వెంటనే సీల్ చేస్తామని చెప్పారు. అదేవిధంగా రైతులతో విత్తనాలు బయట ఎక్కడ తీసుకోవద్దు అని చెప్పారు విత్తనాలు కొనుగోలు చేయాలనుకుంటే సర్టిఫికెట్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు వివరించారు. బయట నుంచి వచ్చిన నకిలీ విత్తనాలను ఏ రైతు కొనకూడదని చెప్పారు. ఎరువులు గాని ,విత్తనాలు గాని, సర్టిఫికెట్ చేసిన దుకాణంలో మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కల్తీకల ఎరువులు, విత్తనాలు అమ్మినట్లయితే వారికి కఠిన చర్యలు తీసుకుంటామని వివరించారు. బోయదాగుంపులో రాత్రిపూట ఏదో ఎరువు తీసుకొచ్చి వర్మీ కంపోస్ట్ అని చెప్పి రైతులకి అమ్ముతున్నారని, అలాంటి ఎరువులు ఎవరు కొనుగోలు చేయకూడదని మండల వ్యవసాయ అధికారిని కే బుజ్జి బాయి చెప్పారు.

# మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరతే ఆటంకాలు

## ఇక నాణ్యత కలిగిన విద్య ఎక్కడ ?



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 22)

విద్యారంగంలో మౌలిక సదుపాయాలు, సిబ్బంది కొరతే ఆటంకంగా మారాయని, ఇక ప్రభుత్వం చెబుతున్న నాణ్యత కలిగిన విద్య ఎలా సాధ్యమని మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పివి శేషయ్య అన్నారు. నాణ్యత కలిగిన విద్యను అందజేయడానికే గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, మోడల్ స్కూల్స్ కస్తూరిబా విద్యాలయాల స్థాపన అంటూ ప్రజలను మాటలతో ఊరడిస్తున్న పాలకవర్గాలు, విద్యారంగానికి అరకొర నిధులు కేటాయిస్తూ, మౌలిక సదుపాయాలు , సిబ్బంది కొరతను పట్టించుకోకపోవడం జరుగుతుందన్నారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చినా పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇందుకు కస్తూరిబా, మోడల్ స్కూల్స్ నిర్వహణ చూస్తే తెలుస్తుంది. సమస్యల వలయంలో ఉన్న వీరికి నాణ్యమైన విద్య ఎలా అందుతుందన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని 6 మండల కేంద్రాల్లో కస్తూరిబా బాలికల విద్యాలయాలు నడుస్తున్నవి, వీటిని సర్వ శిక్ష అభియాన్ వారు నిర్వహిస్తున్నారు. కనిగిరి ఆరు మండలాల్లో 1310 మంది కస్తూర్బా బాలికలు(హాస్టల్లో ఉంటూ) విద్యాలయాల్లో విద్యనభ్యసిస్తున్నారు. 2022 నుంచి ఈ విద్యాసంస్థల్లో ఇంటర్ చదివే విద్యార్థులకు ప్రవేశం కల్పించడం జరిగింది. ఈ స్కూల్స్ లో చదివే విద్యార్థినులకు న్యాప్కిన్స్ మాత్రం అందజేస్తున్నారు. వీటిలో పనిచేసే సిబ్బందికి జీతాలు గొర్రె తోక బెత్తెడు అన్న చందంగా ఉంటాయి . వీరిలో ప్రిన్సిపాల్ కి రూ.33,939, సీఆర్టీ, పీజీటీలకు, రూ.26,759, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్ కు రూ.14,000 వేతనం లభిస్తుంది. సంవత్సరాల తరబడి పనిచేసిన పర్మినెంట్ లేదు. స్కూల్స్ అయితే ఏర్పాటు చేశారు వీటిలో బోధన, బోధనేతర సిబ్బంది కొరత ఉంది. ఈ పోటీ ప్రపంచంలో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించకుండా విద్యాబోధన ఎలా సాధ్యమన్నారు. ఉదాహరణకు పీసీ పల్లి కస్తూరిబాలో బోటనీ, జువాలజీ ,ఏఎన్ఎం పోస్టు ఖాళీగా ఉంది. వెలిగండ్లలో మ్యాథ్స్ పిజిటి పోస్టులు ఖాళీగా ఉన్నవి. సిఎస్పురంలో ఏఎన్ఎం పోస్టు, పామూరులో ఏఎన్ఎం, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ పోస్టు, హెచ్ఎం పాడులో కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ పోస్టు ఖాళీగా ఉన్నవి.కనిగిరి కస్తూరిబాలో బోధనేతర సిబ్బందిలో వంట మనిషి పోస్టు ఖాళీగా ఉన్నది.

**మోడల్ స్కూల్ స్థితి..**

అలానే జిల్లాలోని మోడల్ స్కూల్స్‌ను కూడా సర్వ శిక్ష అభియాన్ నిర్వహిస్తున్నది. కనిగిరి మోడల్ స్కూల్ హాస్టల్ నందు 97 మంది విద్యార్థినులు మాత్రమే ఉన్నారు. విచిత్రం ఏమిటంటే గత విద్యా సంవత్సరం 2023-24లో మొత్తం విద్యార్థుల సంఖ్య 564 కాగా అందులో బాలికలు 274 మంది, ఈ విద్యా సంవత్సరం 2024-25లో మొత్తం విద్యార్థుల సంఖ్య 562 కాగా అందులో బాలికలు 305 మంది అనగా బాలికలు గణనీయమైన సంఖ్యలో ఉన్నా హాస్టల్ వసతి కేవలం 100 మందికి మాత్రమే అని ప్రభుత్వం నిర్ణయించడం ఏమి న్యాయమని ప్రశ్నించారు. కానీ ఆరు, ఏడు, ఎనిమిది చదివే విద్యార్థినులకు హాస్టల్లో ప్రవేశం లేదు. కేవలం 9, 10 ఇంటర్ చదివే విద్యార్థినులకు మాత్రమే ప్రవేశం ఉన్నది. కారణం సీట్ల పరిమితిని వందగా నిర్ణయించడం, రూములు సరిపడాలేకపోవడం ప్రధానమైన కారణం.(రూముకు నలుగురు వంతున ఇక్కడ 25 రూములు ఉన్నవి ). గత ఐదేళ్లుగా మోడల్ స్కూల్ విద్యార్థినులకు న్యాప్కిన్స్ సరఫరా లేదు. పాలకులు ఆరోగ్యాన్ని గురించి, పరిశుభ్రతను గురించి కబుర్లు చెబుతుంటారు. ఇక్కడ వాడుకనీరు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. స్కూల్ ఆవరణలో మూడు బోర్లు ఉన్నా వాడుక నీరు చాలడం లేదు. తాగునీరు మున్సిపాలిటీ వారు ట్యాంకర్ ద్వారా సరఫరా చేస్తారు. ప్రధానంగా వారు కోరుతున్నది ఏమిటంటే పునుగోడు వద్ద ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి పథకం నుండి గ్రామాలకు వాటర్ పైప్ లైన్ వెళ్తుంది. దారిలోనే మోడల్ స్కూల్ ఉంది. ఆ పైపులైన్ నుండి నీటి కనెక్షన్ ఇవ్వమని గత మూడేళ్లుగా కోరుతున్నారు. లేదా మున్సిపల్ పరిధిలో ఈ స్కూలు ఉన్నందున కనిగిరి నుండైనా పైప్ లైన్ వేయమని కోరుతున్నారు. వీరి న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వాలు, పాలకులు పెడచెవిన పెడుతున్నారు. వాడుక నీరే లేకుండా రోజువారి దాదాపు 600 మంది విద్యార్థులకి మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానాలు, బట్టలుతుక్కోవడం తదితర అవసరాలు ఎలా తీరుతాయి. కనుక విద్యారంగం అభివృద్ధి, నాణ్యమైన విద్య గురించి గొప్పలు చెప్పడం మాని, ఆచరణలో విద్యా రంగంలో ప్రమాణాలు అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనకు, సిబ్బంది కొరతను నివారించేందుకు, విద్యార్థినీ, విద్యార్థుల సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వ అధినేతలను,ప్రభుత్వ ఉన్నత అధికారులను మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పీవీ శేషయ్య కోరుతున్నారు.

## ప్రజాదర్బార్‌తోనే ప్రజల సమస్యలకు పరిష్కారం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 22)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన ఆరోగ్యం లెక్క చేయక సెలైన్ బాటిల్‌తోనే ప్రజా దర్బార్‌కు విచ్చేసి ప్రజల నుండి వివిధ రకాల సమస్యలకు పరిష్కారాల కోసం అర్జీలను స్వీకరించారు. ఈ ప్రజా దర్బార్‌లో నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారులు విచ్చేసి ప్రజలు ఇచ్చిన అర్జీలను కొన్నిటికి అక్కడికక్కడే పరిష్కారం చూసి మిగతా వాటికి త్వరలోనే పరిష్కారం చూపిస్తారు. ఈ ప్రజాదర్బార్‌లో సుమారు 150 అర్జీల వరకు వివిధ రకాల సమస్యలకు అర్జీలు ఎమ్మెల్యే వారికి సమర్పించారు. ఈ ప్రజా దర్బార్లో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రజా దర్బార్‌కు వివిధ మండలాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పొగాకు గరిష్ట ధర కిలో రూ.280



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 22)

మండలంలోని ముండ్లమూరివారిపాలెం గ్రామం నుంచి శనివారం 308 బేళ్లు ఒకటో వేలం కేంద్రానికి తీసుకొని రాగా, 258 బేళ్లు కొనుగోలు చేశారు. 50 బేళ్లు తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్ట ధర రూ.280 పలకగా గరిష్ట ధర రూ.260 పలికింది.

## బెట్టింగ్స్‌తో జీవితాలు నాశనం చేసుకోవద్దు - ఎస్ఐ అనుక్




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 22)

మండలంలో క్రికెట్ బెట్టింగుల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎస్సై అనుక్ సూచించారు. బెట్టింగ్ నిర్వాహకులు, పందెం రాయుళ్లపై ప్రత్యేక నిఘా ఉందని, క్రికెట్ బెట్టింగులు పాల్పడిన నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అనుక్ శనివారం హెచ్చరించారు. యువత బెట్టింగ్ జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

## నీటి కాలుష్యం, నీటి సంరక్షణపై జాతీయ సదస్సు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జి, మార్చి 22)

స్థానిక ఎస్. వి .ఎస్ .ఎస్ సి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల , సూళ్లూరుపేట, తిరుపతి జిల్లా నందు కళాశాల వృక్ష , జంతు శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నీటి కాలుష్యము ,నీటి పరిరక్షణ అనే అంశంపై జాతీయ సదస్సు జరిగింది. ఈ సదస్సు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎల్బి శంకర్ శర్మ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నీరు చాలా విలువైందని, నీటి కాలుష్యాన్ని గురికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. ఈ సదస్కు ముఖ్య అతిథిగా విచ్చేసిన టి.నరసింహారావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, పులికాట్ రేంజ్, సూళ్లూరుపేట ప్రసంగిస్తూ మంచినీటి వనరుల గురించి, మంచినీటి కాలుష్యం గురించి, మంచినీటి వనరుల ప్రదర్శన గురించి సుదీర్ఘంగా ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. విక్టోరియా రాణి, జంతు శాస్త్ర అధ్యాపకులు ఎస్ .శ్రీనివాస్ , కంప్యూటర్ శాఖాధిపతి డి.నాగభూషణం, ఫిజిక్స్ అధ్యాపకులు జేసుబ్రహ్మణ్యం , శరత్ బాబు, పి.ఏడుకొండలు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ. బి. శ్రీనివాసులు ప్రసంగించారు. కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు నీటి సంరక్షణ అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

## స్ప్రెడ్ న్యూస్ మాసపత్రిక ఎడిటర్ రమేష్‌రెడ్డి మృతికి పలువురి సంతాపం




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 22)

ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏపీఈజేయు) ఫౌండర్, మెంబర్, రాష్ట్ర నాయకులు, స్ప్రెడ్ న్యూస్ మాసపత్రిక ఎడిటర్ అండ్ పబ్లిషర్ పిజె రమేష్‌రెడ్డి ఈ నెల 22వ తేదీ నారాయణ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతికి పలువురు సంతాపాన్ని ప్రకటించారు. సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర కో కన్వీనర్ ఉడత రామకృష్ణ, అధ్యక్షుడు గట్టుపల్లి శివకుమార్, జనరల్ సెక్రటరీ వెలసిరి కుమార్, కోశాధికారి మాటేటి రత్న ప్రసాద్, ఏపీఈజేయు యూనియన్ శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కమిటీ, సభ్యులు పాల్గొన్నారు.

**రమేష్‌రెడ్డి మృతిపై ఏపియుడబ్ల్యూజే సంతాపం**

స్ప్రెడ్ న్యూస్ పత్రిక ఎడిటర్ పిజె రమేష్‌రెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. అతని మృతికి నెల్లూరు ఎపియుడబ్ల్యూజే తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తుందని యూనియన్ నేతలు తెలిపారు.

**పీజే రమేష్ రెడ్డి మృతిపై సంతాపం**

స్ప్రెడ్ న్యూస్ పత్రిక ఎడిటర్, ఏపీఈజేయు రాష్ట్ర నాయకులు పీజే రమేష్ రెడ్డి శనివారం అనారోగ్యంతో నారాయణ హాస్పిటల్లో మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఏపీ ఈజెయు జిల్లా ఉపాధ్యక్షురాలు నవలూరు సరస్వతి ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఒక సీనియర్ జర్నలిస్టుగా చేసిన సేవలు మరువలేనివని ఆమె అన్నారు. ఆయన మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం జరుగుతాయని కుటుంబీకులు తెలిపారు.

## ట్రాక్టర్లు, ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 22)

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో చేవూరు మోచర్ల, చినలాటిరిపు పంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణకు నూతన ట్రాక్టర్లు , ట్రైసైకిళు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రకటించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా ట్రాక్టర్లు, ట్రై సైకిళ్లను పంచాయతీలకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వం పారిశుద్ధ్య నిర్వహణను గాలి వదిలేసిందని విమర్శించారు.. సీఎం నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అగ్రగామి పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నట్లు వెల్లడించారు. ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమం నిర్వహించి, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత ఉంచుకోవాలని అవగాహన కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో స్వర్ణ, మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు పొట్టేల మురళి, గద్దగుంట శ్రీనివాసులు, మద్దసాని శ్రీనివాసులు, పోలుగొంగు కృష్ణ, మద్దసాని కృష్ణ, గొల్లప్రోలు హరిప్రసాద్, షేక్ బాబు, యానాదియ్య నూతలపాటి బుల్లయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






## రామాయపట్నం పోర్ట్‌కు భూమి ఇచ్చిన రైతులకు న్యాయం చేస్తాం

ఆన్‌లైన్ సమస్యలను నివృత్తి చేసి

నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేస్తాం

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు









(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 22)

గుడ్లూరు మండలం చేవూరు గ్రామ సచివాలయంలో శనివారం ఉదయం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు సబ్ కలెక్టర్ టి. తిరుమణి శ్రీ పూజ పాల్గొన్నారు. రామయపట్నం పోర్టుకు భూములు ఇచ్చిన ప్రతి రైతుకు న్యాయం జరిగే విధంగా చూస్తామని, ఆన్లైన్లో సమస్యలు నివృత్తి చేసి నిజమైన లబ్ధిదారులకు నష్టపరిహారం అందేలా చూస్తామని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగి విధంగా చూస్తామని ఎమ్మెల్యే రైతులకు హామీ ఇచ్చారు. ఆన్లైన్లో ఏవైనా రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అక్కడ ఉన్న అధికారులను ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణ ,ఎంపీడీవో వెంకటేశ్వరరావు ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ సిబ్బంది, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు నగర సమగ్ర అభివృద్ధికి కృషి

# అన్ని పెండింగ్ పనుల పూర్తికి సత్వర చర్యలు



**ఏప్రిల్ మొదటివారంలో పార్కుల ఆధునీకరణ పనులు పూర్తి**
**మున్సిపల్ పాఠశాలల్లో ప్లే, జిమ్ ఎక్విప్‌మెంట్స్ ఏర్పాటు**
**నగరంలో 6 ఏసీ బస్టాండ్లను త్వరలోనే ప్రారంభిస్తాం**
**రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**
**నగరంలో పార్కులు, పాఠశాలలను పరిశీలించిన మంత్రి**

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 22)**

గత ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిన అన్ని పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేసి నెల్లూరు నగర సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. శనివారం తెల్లవారుజామున నెల్లూరు నగరంలో మంత్రి ఆకస్మికంగా పర్యటించారు. 9వ డివిజన్ నవాబుపేట, నజీర్‌తోట సమీపంలోని ఎఫ్‌సిఐ కాలనీలో పలు మున్సిపల్ పార్కులు, నవాబుపేట పత్తివారి ప్రాథమిక పాఠశాల, బీవీఎస్ హైస్కూల్, తడికల బజారులోని ప్రాథమిక పాఠశాల, పార్కు ఏర్పాటుకు స్థలం, రేబాలవారిధిలో శిథిలావస్థలో వున్న రేబాల చిన్నపిల్లల ఆసుపత్రి భవనాలను అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ 2014-19 మధ్యలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అద్భుతంగా తీర్చిదిద్దామని, ప్లే, జిమ్ ఎక్విప్‌మెంటు ఏర్పాటుచేశామని చెప్పారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం పార్కులను పట్టించుకోకపోవడంతో క్రీడా సామాగ్రి, పరికరాలు పనికి రాకుండా మూలకు చేరాయని చెప్పారు. మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వ హయాంలో నగరంలోని అన్ని పార్కులను అప్గ్రేడ్ చేసి అత్యాధునిక వసతులతో చిన్నారులకు ఆనందం, ఆహ్లాదం పంచే విధంగా తయారు చేస్తున్నామని



చెప్పారు. 54 డివిజన్లలో పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంటు, ప్లే ఎక్విప్‌మెంటు ఏర్పాటు పనులు ఏప్రిల్ మొదటివారంలో పూర్తి కానున్నట్లు చెప్పారు. రేబాల వారి వీధిలోని శిథిలావస్థకు చేరిన చిన్నపిల్లల ఆసుపత్రి స్థానంలో మంచి పార్క్ ను నిర్మిస్తామని చెప్పారు. ఒక కమ్యూనిటీ హాల్, ఇండోర్ ప్లే ఎక్విప్మెంట్ ఉండేలా డిజైన్ చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అలాగే జూన్ 12లోగా పాఠశాలలు ప్రారంభమయ్యేలోగా నగరంలోని మున్సిపల్ పాఠశాలల్లో ప్లే, జిమ్ ఎక్విప్‌మెంటు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పార్కులను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు.

వేసవిలో నెల్లూరు నగర ప్రయాణికులు చల్లగా సేదతీరేందుకు తమ ప్రభుత్వ హయాంలో 6 ఏసీ బస్టాండ్లను ఏర్పాటు చేశామని, అయితే తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్వాకంతో ఈ బస్టాండ్లకు తాళాలు వేసిందన్నారు. త్వరలోనే ఏసీ బస్టాండ్లను తిరిగి ప్రారంభిస్తామని మంత్రి చెప్పారు. నెల్లూరు నగరంలో భూగర్భ డ్రైనేజీ కోసం తమ ప్రభుత్వ హయాంలో 1100కోట్ల హడ్కో నిధులను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మంజూరు చేయగా, 90శాతం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం మిగిలిన 10శాతం పనులను కూడా పూర్తి చేయలేదన్నారు. మళ్లీ ఇప్పుడు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పెండిరగ్ పనుల పూర్తికి త్వరలోనే 165 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేయనున్నట్లు చెప్పారు. నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని చెప్పారు. నగరంలోని తల్పగిరి రంగనాథస్వామి ఆలయం వద్ద ఘాట్ పనులను కూడా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో కలిసి పరిశీలించి పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. మళ్లీ ఇప్పుడు రిపేర్లు చేసి ప్రారంభిస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపార అనుభవంతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని పనులను పూర్తి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. తమది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ఈ సందర్భంగా మంత్రి పునరుద్ఘాటించారు. మంత్రి వెంట మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, అడిషనల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

## విజయ డెయిరీ పార్లర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి, చైర్మన్ కొండ్రెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 22)**

నెల్లూరు నగరంలోని 46వ డివిజన్ పరిధిలోని పాత కూరగాయల మార్కెట్ సమీపంలో శనివారం నూతన విజయ డెయిరి పార్లర్‌ను డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డితో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన పాల పదార్థాలను అందించడంలో విజయ డెయిరీ అగ్రస్థానంలో ఉందన్నారు. నెల్లూరు విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడి సారథ్యంలో ప్రజల మన్ననలు పొందడం హర్షనీయమన్నారు. 50వ డివిజన్ కార్పొరేటర్ జయలక్ష్మిగారు స్థానికంగా విజయ డెయింరీ పార్లర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేలూరు మహేష్, డెయిరి ఎండి కృష్ణమోహన్, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, మాజీ ఏఎంసి చైర్మన్ కోటేశ్వర్‌రెడ్డి, ప్రసన్న స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# దేశ అంతర్గత శాంతి భద్రతల పరిరక్షణలో సిఐఎస్ఎఫ్ పాత్ర అభినందనీయం

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**
**సీఐఎస్ఎఫ్ జవాన్లు చేపట్టిన సైకిల్ ర్యాలీని ప్రారంభించిన**
**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్‌కుమార్**
**ఒంగోలు నుంచి ముందుకు సాగిన సీఐఎస్ఎఫ్ జవాన్ల సైకిల్ ర్యాలీ**

















**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 22)**

దేశ శాంతి భద్రతలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం ప్రముఖ పాత్ర పోషిస్తుందని, సురక్షిత తీరం, తీర ప్రాంత పరిరక్షణకు ప్రజలను మమేకం చేసేందుకే లక్ష్యంగా చేపట్టిన సైకిల్ ర్యాలీ అభినందనీయమని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి (సిఐఎస్ఎఫ్) సముద్ర తీర సైకిల్ ర్యాలీని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు రాకుండా, మాదక ద్రవ్యాల రవాణా సాగకుండా చూడటంలో తీర ప్రాంత ప్రజలు కీలకంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సీఐఎస్ఎఫ్ జవాన్లు చేపట్టిన సైకిల్ ర్యాలీ శనివారం ఉదయం ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయమునకు చేరుకుంది. జవాన్లకు పోలీసులు, ఎన్‌సీసీ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ర్యాలీలో పాల్గొన్న సిఐఎస్ఎఫ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందిస్తూ వారు చూపుతున్న దేశభక్తి, అంకితభావం ప్రశంసనీయమన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిఐఎస్ఎఫ్ దేశం నలుమూలల అంతర్గత పరిరక్షణలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని, దేశంలో అత్యున్నత ప్రమాణాలతో భద్రతను అందిస్తున్న పారా మిలటరీ దళం సిఐఎస్ఎఫ్ అని, సముద్ర తీర ప్రాంత ప్రజలలో దేశభద్రత, సమైక్యతను పెంపొందించి దేశ, రాష్ట్ర, జిల్లా ప్రజలను సిఐఎస్ఎఫ్ సిబ్బందితో మమేకం చేస్తూ ర్యాలీ చేపట్టడం గొప్ప విషయమన్నారు. దారి పొడవునా తీరంలో ఉన్న ప్రజలకు వీరు భద్రతపై అవగాహన కల్పిస్తూ మార్చి 7 న కొలకత్తా సమీప బక్కలి, వెస్ట్ బెంగాల్ నుంచి ఈ ర్యాలీ మొదలైందని మార్చి 31న కన్యాకుమారి చేరుకుంటుందన్నారు. సముద్రతీరాన్ని రక్షించడం సిఐఎస్ఎఫ్ ఒకరిదే బాధ్యత కాదని, ప్రజలందరి బాధ్యత కూడా ఉంద న్నారు. ప్రజలను భాగస్వామ్యులుగా చేయాలనే ఉద్దేశంతో సిఐఎస్ఎఫ్ బృహత్తర కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ 50 మందితో ఈ సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. 6,553 కిలోమీటర్ల ప్రయాణించి ఈనెల మార్చి 31వ తేదీకి కన్యాకుమారికి చేరుకుంటామన్నారు. సంఘ విద్రోహ శక్తులకు తీరప్రాంత గ్రామాల నుంచి చొరబాటులు ఉండకూడదని ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుజరాత్లోని వెస్ట్ కోస్టు లక్పత్ పోర్టు నుంచి 50 మంది, కొలకత్తా నుంచి 50 మంది సైకిలిస్టులు ఇరువైపుల నుంచి కన్యాకుమారి చేరుకుంటారన్నారు. ఇప్పటి వరకు 16 రోజులు సైకిల్ ర్యాలీ ద్వారా ప్రయాణించినట్లు వారు తెలిపారు. ఈ ర్యాలీలో 14 మంది మహిళ జవాన్లులు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్, అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్, ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఒంగోలు టౌన్ సీఐలు నాగరాజు, అజయ్ కుమార్, శ్రీనివాసులు, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## దొరవారి సత్రం మండలంలో ఫిజియో శిక్షణ



**(షణ్ముఖ వెలుగు, దొరవారి సత్రం, మార్చి 22)**

తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలంలో శనివారం రోజున దొరవారి సత్రం మండల పరిషత్ మీటింగ్ హాల్ నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది హైదరాబాద్ నిజామ్ ఇన్స్టిట్యూట్ వారు ఫిజియో థెరపీ సంబంధించి పలు రకాల అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిజియో డాక్టర్ సంపత్ కుమార్ , ఎంపీడీవో గోవర్ధన్, ఏఓ రఘురామయ్య పాల్గొన్నారు.

## చెత్త నుంచి సంపద తయారు కేంద్రంగా నాలుగు పంచాయతీలు ఎంపిక




**(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, మార్చి 22)**

తిరుపతి జిల్లాలో 150 పంచాయతీలు సెలెక్ట్ చేయగా దానిలో నుంచి దొరవారి సత్రం మండలంలో నాలుగు పంచాయతీలకు సెలెక్ట్ చేశారు. తనియాలి పోల్ రెడ్డి పాలెం, సింగనాలుతురు ఏకొల్ల ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏకొల్ల గ్రామ ప్రజలను సూళ్లూరుపేట డి ఎల్ పి ఓ రవీంద్రబాబు, పంచాయతీ కార్యదర్శి రామయ్య, సచివాలయ సిబ్బంది కలిసి ఇంటింటికి వెళ్లి తిరిగి ప్రజలందరికీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ రవీంద్రబాబు , పంచాయతీ కార్యదర్శి రామయ్య, మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**సంగం సిఐ వేమారెడ్డి**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 22)**

జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, ఆత్మకూరు డిఎస్పి వేణుగోపాల్ ఆదేశాలతో ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సంగం సిఐ వేమారెడ్డి తెలిపారు. నేటి నుండి ప్రారంభం కానున్న ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌ల బెట్టింగ్ లపై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. సంగం సర్కిల్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో క్రికెట్ బెట్టింగుల వ్యవహారాలను పసిగట్టేందుకు ప్రత్యేక బృందాలు నియమించినట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో, పలు ప్రాంతాలలో సంచరిస్తూ బెట్టింగ్ వ్యవహారాలను గమనిస్తూ ఉంటారని సీఐ వేమారెడ్డి వెల్లడించారు. బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రత్యేక బృందంతో పాటు తమ ఎస్ఐలు సైతం నిరంతరం కేఫ్, టీ పాయింట్లు హోటల్స్ లలో క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారి కోసం పరిశీలన చేస్తామన్నారు. తమ పిల్లల ప్రవర్తనపై ఆర్థిక లావాదేవీలపై తల్లిదండ్రులు గమనించాలని సంగం సిఐ వేమారెడ్డి సూచించారు.

## అధిక పనిభారం తగ్గించండి పంచాయతీ సెక్రటరీల ఆవేదన




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 22)**

అధిక పని భారం తగ్గించాలని కోరుతూ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శోభన్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటు గ్రామ పంచాయతీ పరిపాలన , మరో వైపు గ్రామ సచివాలయ పరిపాలనతో అతలాకుతలమౌతున్నామని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో శేషగిరి, పద్మ, ప్రసన్న, రజని, పవన్, శేషు, గోపి, సునీత, తదితరులు ఉన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com